


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 27 | మే | 2025 | పేజీలు : 19




# మల్హార్‌లో అన్నదాత... కల్లోలం

**తూకం వేయరు ధాన్యం తరలించరు**

**రోడ్డు పై టెంట్ వేసి ఆందోళన, ధర్నా**

**మిల్లర్లతో కుమ్మక్కే జాప్యానికి కారణం..?**

**వంట వార్పు తో ఎనిమిది గంటలుగా కొనసాగిన ఆందోళన**

మల్హార్, మే 26 మేజర్ న్యూస్ సూర్య : దేశానికి అన్నం పెట్టే అన్నదాతల వ్యథలు అధికారులకు ఏ మాత్రం పట్టడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమస్య లకు నిలయంగా మారాయి. గిట్టు బాటు ధర వస్తుందని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు తెచ్చిన ధాన్యం మిగతా 2లో..

## వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను

# త్వరగా పూర్తి చేయాలి

**నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు**

**ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష**

**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సిఎస్**

సూర్య ఉమ్మడి బ్యూరో, మే 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ మిగతా 2లో..



## ఎంజీఎంలో 77 మందికి మెమోలు

6 లో

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే తనిఖీల్లో వెలుగు చూసిన నిర్లక్ష్యం**

**చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు**

# ముగిసిన పుష్కర ఘట్టం



**12వ రోజు నేత్రపర్వంగా నవరత్న మాల హారతి**

**హారతిలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు సిఎస్ రామకృష్ణారావు**

**రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు**

**హారతి కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన భక్తులు**

**కాశీ వేద పండితులకు అభినందనలు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 26 మేజర్ న్యూస్: 12 రోజుల సరస్వతి పుష్కర ఘట్టానికి సోమవారం సాయంత్రం సరస్వతి పుష్కర ఘాటు వద్ద 12వ రోజు నవరత్న మాల హారతి కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది. కాశీ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన హారతి కార్యక్రమం భక్తులను మిగతా 2లో..

## జాతీయ రహదారిపై బంగారం బాధితుల ఆందోళన

**భారీగా నిలిచిన వాహనాలు**

2 లో





మనుగొండ తుప్పరి జంపయ్య గారి 70 సంవత్సరాల అనుభవంతో....

# ఆయుర్వేద వైద్యశాల



విరిగిన ఎముకలు అతికించబడును

తుప్పరి జంపయ్య మరియు కె. రమాదేవి

గ్రా॥ కొనాయమాకుల, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్



సెల్ నెం: 9908844412, 7013987864



## వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి

# పనులను త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతోఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతి నిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలని సూచించారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకు ముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర,ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పుష్కర ఘట్టం

మొదటి పేజీ తరువాయి..

మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలను ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహించామని విజయవంతంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ





రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణ లో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు. ప్రతి రోజు సరస్వతి నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టివి ఛానళ్ల ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాశీ వేద పండితులకు అభినందనలు తెలిపారు.

# మల్హార్ లో అన్నదాత.. కల్లోలం

మొదటి పేజీ తరువాయి..

సకాలంలో తూకం వేయక రైతులు అరిగోస పడుతున్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని తాడిచెర్ల ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న మూల మలుపు వద్ద రహదారి పై ఉదయం నుంచి సాయంత్రం వరకు 8 గంటలు రోడ్డు పై టెంట్ వేసి ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు అడ్డంగా పెట్టి వంటావార్పు నిర్వహించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు మండలంలోని కొయ్యూరు లో సైతం అన్నదాతలు రోడ్డు పై ఆందోళన నిరసన వ్యక్తం చేశారు. తమ ధాన్యం కొనుగోలు చేసేంతవరకు కదిలేది లేదని అన్నదాత ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా కాంటాలు పెట్టడంలో సెంటర్ నిర్వాహకులు, సిఈఓ కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపించారు. మండలంలో ఏ ఒక్క కొను గోలు కేంద్రంలోనూ రైతులకు న్యాయం జరగడం లేదని రైతులు వాపోతున్నారు. మిల్లర్లతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు మిలాఖత్ కావడంతో రైతులకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు.





జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు సైతం నిర్వాహకులు పెడచెవిన పెడుతున్నారని రైతులు వాపోయారు. ఓ వైపు నిత్యం కురుస్తున్న వర్షాలకు తెచ్చిన ధాన్యం తడిసి పోతుందని ఆందోళన చెందుతున్నారు. నిత్యం వాటిపై పాలిథీన్ కవర్లు కప్పి తడవకుండా కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి చివరిగింజ వరకు కొంటామని కంటితుడుపు చర్యగా చెప్పడమే తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని వాపోయారు. తూకం వేయడానికి సెంటర్ నిర్వాహకులు రూ వెయ్యి నుంచి రూ 2వేలు అడుగుతు ఇబ్బందులకు గురి చేస్తున్నారని గన్ని సంచులు ఇచ్చి వారాలు గడుస్తున్నా హమాలీలు కాంటాలు పెట్టడం లేదని ఆరోపించారు. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేశారు. చివరకు తహసీల్దార్ కె రవి కుమార్, పిఏసీఎస్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య సంఘటన స్థలానికి చేరుకుని ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ఛైర్మన్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# జాతీయ రహదారిపై బంగారం బాధితుల ఆందోళన

## భారీగా నిలిచిన వాహనాలు

రాయపర్తి,మే 26(మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు కు బంగారం చోరీ బాధితులు సోమవారం బ్యాంకుకు తాళం వేసి, వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. గత సంవత్సరం నవంబర్ 19 న ఎస్బిఐ బ్యాంకులో దొంగలు పడ్డారు.ఈ దొంగతనం ఘటనలో సుమారు 19 కేజీల బంగారం చోరికి గురైన విషయం తెలిసిందే. బ్యాంకులో చోరీ జరిగి 7 నెలలు కావస్తున్న ఇంతవరకు ఖాతాదారులకి ఒక పైసా కూడా చెల్లించలేదని బాధితులు ఆందోళనకు దిగారు. తాము కుదవపెట్టిన బంగారంలో తులానికి 2 గ్రాముల తరుగు తీసి పరిహారం తులం ధర 90000 మాత్రమే చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెపుతున్నారని ప్రస్తుతం మార్కెట్లో తులం బంగారం ధర లక్ష రూపాయలు ఉంది అని దీనివల్ల తులానికి 20,000 ఇరవై వేలు నష్టపోతున్నామని బాధితులు ఆవేదన చెందుతున్నారు. 7 నెలలుగా బ్యాంకు చుట్టూ తిప్పించు కుంటున్నా రని కాళ్లు అరిగేలా తిరుగుతున్న అధికారులు కనికరిస్తాలేరని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి కోసం కనీసం చేతిలో డబ్బులు లేకుండా పోయాయని బ్యాంక్ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా గాని పట్టించుకోవడంలేదని పూటకో మాట చెప్పి రోజులు గడుపుతూ సాగదిస్తున్నారని అన్నారు. మా బంగారాన్ని మాకు ఇవ్వండి లేదా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న బంగారం ధర ను చెల్లించి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను సముదాయించి ధర్నాను విరమింప చేశారు.

# లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 26,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని 390 మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి సోమవారం నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉ9గంటల నుండి సా.5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు.



## కోటగుళ్లలో సరస్వతి పుష్కర భక్తుల సందడి

### తిరుగు ప్రయాణం లో స్వామివారి దర్శనం

### చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తులు



గణపురం రూరల్ మే 26 మేజర్ న్యూస్ సూర్య : గత 12 రోజులుగా కొనసాగుతున్న కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కోటగుళ్లను సందర్శిస్తున్నారు. సోమవారం పుష్కరాలకు చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక



పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంతా నికి చెందిన భక్తులే కాకుండా ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల భక్తులు కూడా కోట గుళ్ళ ను సందర్శించారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ



మల్హర్, మే 26 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు మండలంలోని కొయ్యూరు ప్రదాన చౌరస్తా ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లాకావత్ సవెందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం త్రివేణి సంఘమంలో జరుగుతున్న కాళేశ్వర ముక్తేశ్వర సరస్వతి పుష్కరాలకు బస్సుల్లో వెళ్తున్న భక్తులకు 500 పులిహోర ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కొయ్యూరు గ్రామంలోని బస్టాండ్ లో ప్రయాణికులకు పులిహోర ప్యాకెట్లను మరియు మాస్క్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాజా మాజీ ఎంపీపీ మలహాల్ రావు, మాజీ కోవాప్షన్ కలిమోద్దీన్, బోయిని రాజయ్య ,మాజీ సర్పంచ్ రాజు నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు వెంకటస్వామి, అజ్మీరా రాజు నాయక్ , పంతకాని శశి,కుసుమ ఇషక్, సర్జన, శ్యామల, జయంత్,యల్.రాహుల్ తిరుమల్,అజయ్, రాజు యల్. రాజు,కొయ్యూరు యూత్ నాయకులు పాల్గొన్నారు.



## రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నాయకులు

గణపురం, మే 26 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని గుడివాడలో కాంగ్రెస్ సినియర్ నాయకుడు సిరంగి బిక్షపతి పటేల్ తల్లి సిరంగి రాధమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం గణపురం మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ పరామర్శించారు.ఆయన వెంట తోగరు దేవేందర్ పటేల్ సిరంగి రామకృష్ణపటేల్ రిటైడ్ ఈఈ,ప్రభాకర్ పటేల్, రాజేశ్వర్ రావుపటేల్, అన్నం అనిల్ పటేల్,సురేష్ పటేల్,సుధాకర్ పటేల్,విడిదినేని రవి పటేల్ విద్యుత్ ఏ ఈ, శంకర్ పటేల్ పుప్పాల రామారావు పటేల్ నర్సింగం పటేల్ రామదాసు బాబు రాముణయ్య రవీందర్ రెడ్డి ల్యాదళ్ల సమ్మయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర యాత్రికులకు మహ అన్నదానం

### హజరైన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మల్హార్, మే 26 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి దక్షిణకాశి కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా చివరి రోజు సరస్వతి పుష్కర స్నానం ఆచరించడానికి రాష్ట్ర నలుమూలల నుండి వస్తున్న యాత్రికుల కోసం భోజన సదుపాయం కల్పించాలని ఒక మంచి ఆలోచనతో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, మల్హార్ రావు మాజీ జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొయ్యూరు గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, జిల్లా ఎస్టీసెల్ కార్యదర్శి లాకావత్ సవేందర్, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, నాయకులు జక్కుల వెంకటస్వామి, మంత్రి రాజసమ్మయ్య మహిళా నాయకురాలు రజిత పాల్గొన్నారు.




## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి మే 26 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి



హనుమకొండ , మే 26, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్లు వై. వి. గణేష్, మేన శ్రీను లు స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 113 వినతులను అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రానున్న వర్షాకాలం నేపథ్యంలో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 26, మేజర్ న్యూస్ సూర్య: రానున్న వర్షాకాలం నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో వరద ముప్పు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరపున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముంపు ప్రాంతాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాల న్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. చెరువుల కట్టలు బలో పేతంగా ఉండేటట్టు ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్డిఆ ర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పునరుద్ధరణ చర్యలు తీసుకునే విధంగా పరికరాలను అందుబాటులో ఉంచా



లన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, ది వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. శిథిలావస్థకు చేరిన పాత భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించాలని పేర్కొన్నారు. తగిన సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సరిపోను మందులు నిల్వలు ఉంచాలని తెలిపారు. వ్యాధులు ప్రభలే అవకాశాలున్నచోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేలా సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డిసిపి సలీమా, ఇన్చార్జి కలెక్టర్ వై వి గణేష్, మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, డీఏవో రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మి రమా కాంత్, డిఎంహెచ్ఓ అప్పయ్య, ఆర్డిఓ కే నారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 26, మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన 122 మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు,డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.





# సోమవారం భక్తజన సందోహం











**చివరి రోజు 12 రకాల హోమాల నిర్వహణ**

**హోమాల్లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

**పుష్కర స్నానాలు ఆచరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ దంపతులు**

**ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ బాపు**

**సోమవారం కావడంతో భారీగా తరలివచ్చిన భక్తులు సరస్వతి ఘాట్ లో భక్తుల పుణ్య స్నానాలు**

**సోమవారం రాత్రి నవరత్న మాలహారతితో ముగిసిన పుష్కరాలు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి కాళేశ్వరం మే 26 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల్లో చివరి రోజు సోమవారం కాళేశ్వరానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సరస్వతి పుష్కర ఘాట్ లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. చివరి రోజు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపద, ఆరోగ్యం, వృద్ధి, పాడిపంటల శుభఫలితాల కోసం 12 రోజుల పాటు వైభవంగాశ్రీ దత్తాత్రేయ, శ్రీ కార్తవీర్యార్జున హోమం సంకష్ట హర గణపతి హోమం శ్రీ హయగ్రీవ, శ్రీ స్వయంవర పార్వతి హోమం అరుణ, శ్రీ పుత్రకామేష్టి హోమం మేధా దక్షిణామూర్తి, మహా అమృత మృత్యుంజయ హోమం మన్యుసూక్త, కాలభైరవ హోమంసుదర్శన హోమముశ్రీ సూక్త హోమం పురుష సూక్త హోమం నవగ్రహా, శ్రీ మత్స్య హోమం శ్రీ రుద్ర హోమం చండి హోమం నిర్వహించారు హోమాలు పూర్తి కావడంతో కార్యక్రమ సంపూర్ణానికి పూర్ణాహుతి నిర్వహించడంతో కార్యక్రమాలు ముగిసాయి. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూర్ణహృతి కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు, ఈఓ మహేష్ లు పాల్గొన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ప్రత్యేక స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ దంపతులు. ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ బాపు లు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు.















## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ మే 26, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. సాంస్క ృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు , ట్రాన్స్పోర్ట్ , ఆర్ అండ్ బి, ఫారెస్ట్,తదితర శాఖలు శకటాలు తయారు చేయవలసిందిగా సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం లో 77 మందికి మెమోలు

వరంగల్ టౌన్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: ఎంజీఎంలో 77 మంది కి మెమోలు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అనుమతులు లేకుండా విధులకు హాజరు కాకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అనుమతులు లేకుండా విధులు హాజరుకాని వారి నుండి వివరణ కోరుతూ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ ప్రాథమిక విచారణ జరిపి విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అనుమతులు లేకుండా విధులకు హాజరుకాని 77 మందికి మెమోలు జారీ చేశారు.

## జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి మే 26 (మేజర్ న్యూస్): జూన్ 15 నుండి 30 వరకుధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ధర్తీ ఆభా అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులను ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ఆయుష్మాన్ భారత్ కార్డ్ పీఎం జే ఏ వై, క్యాస్ట్ సర్టిఫికెట్, డొమెసియల్ సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్ కే సి సి, పి యం కిసాన్, జన్ ధాన్ అకౌంట్, ఇన్సూరెన్స్ కవరేజ్ పిఎంజెజెబి వై/ పీఎం ఎస్బిఐ, సోషల్ సెక్యూరిటీ ఓల్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్, దివ్యాన్ పెన్షన్, ఎంప్లాయిమెంట్ అండ్ లివింగ్ హోల్ స్కీమ్ తదితర స్కీములకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ప్రతి గ్రామంలోని గిరిజన ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లకు మేకులు కొట్టకండి

### ప్రచారానికి వృక్ష సంపదను నాశనం చేస్తారా..?

### ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల చర్యలేవి..?

చెన్నారావుపేట, మే 26 , మేజర్ న్యూస్ సూర్య : చెట్లను కాపాడుకోవడం అందరి బాధ్యత, చెట్లకు మేకులు కొట్టడం వంటి పనులు చేయకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది, ఓ మనిషి శరీరంలో బుల్లెట్ దిగి జీవితం అలాగే ఉండిపోతే ఎలా ఉంటుందో చెట్లకు మేకులు దిగితే అలాగే ఉంటుంది, చిన్న చెట్లకు మేకులు కొడితే కొన్నాళ్లకే చనిపోతాయి, చెన్నారావుపేట మండల వ్యాప్తంగా పలు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు ప్రచారల పేరుతో కనీస ఇంగిత జ్ఞానం కూడా లేకుండా విచ్చలవిడిగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లకు మేకులు కొట్టి కంపెనీ పబ్లిసిటీ పోస్టర్లు బ్యానర్లు అమర్చితూ బాధ్యత



రహితంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలకు జీవం పోస్తుంటే ప్రైవేట్ కంపెనీలకు చెందిన వ్యక్తులు ఆ మొక్కల ప్రాణాలను హరిస్తున్నారు. ఎదిగిన మొక్కలో ఈ ఎదుగుతున్న మొక్కలు అనే తేడా లేకుండా ఇనుప మేకులతో చెట్లని సర్వనాశనం చేస్తున్నారు. చెట్లకు మేకులు కొట్టడం చేత ఎదుగుదల పూర్తిగా దెబ్బతిని చెట్లు మరణిస్తుంది. అంతేగాక ఈదురు గాలులు వీచిన సమయంలో రోడ్లపై విరిగిపడి మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉంది. కానీ అవి ఏమి తమకు పట్టవు అన్నట్లు విత్తనాల



కంపెనీ యజమానులు విచ్చలవిడిగా పోస్టర్లు బ్యానర్లు పెడుతుంటే సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. కండ్ల ముందే ఇంత ఘోరం జరుగుతున్న మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

### గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య



అడుగుతే అన్నం పెట్టేది కన్నతల్లి అయి తే, అన్ని తానై ఉండేది చెట్టు తల్లి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచితే అవి మనకు పట్టుకొమ్మలై మంచి వాతావరణం గాలి, నీడ ఫలములు అందిస్తాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షిస్తుంటే పలు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు వారి ప్రచారాల కోసం చెట్లకు మేకులు కొట్టి వాటి ఎదుగుదలను దెబ్బతినటట్లు చేస్తున్నా రు. వెంటనే సంబంధిత అధికారులు పలు సంబంధిత కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# అందుబాటులో లేని వ్యవసాయ శాఖ సిబ్బంది

### రోజంతా రైతుల పడిగాపులు

### వ్యవసాయ శాఖ సిబ్బంది తీరుపై రైతుల ఆగ్రహం

గణపురం, మే 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది విధులకు సరిగా హాజరు కాకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతూ నాన అవస్థలు పడుతున్న రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది తీరు మింగుడు పడడం లేదు. ప్రతిరోజు రావలసిన వ్యవసాయ శాఖ సిబ్బంది తమ వ్యక్తిగత



పనులకు పరిమితమవుతున్నారని సకాలంలో కార్యాలయానికి రావడం లేదని సమయపాలన కూడా పాటించడం లేదని బాధ్యతతో పనిచేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చే రైతులు సిబ్బంది



లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగితున్నారు. సిబ్బంది తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతిరోజు విధులకు హాజరయ్యేలా చూడాలని రైతులు డిమాండ్ చేశారు.



# ఇటుక బట్టి నిర్వాహకుని ఇష్టా రాజ్యం



పట్టించుకోని అధికారులు

గుర్తురు గ్రామం నుండి, పత్తేపురం

గ్రామ శివారుకు టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు

సుమారు 300 ట్రిప్పులకు పైన నే

నల్లరేగడి మట్టి నిలువ చేసిన వైనం

జేబులు నింపుకొని, మట్టి దందా నిర్వాహకులకు

జేజేలు కొడుతున్న అధికారులు

అధికారుల స్వలాభం కోసం ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో గండి





తొర్రూర్ మే 26 మేజర్ న్యూస్ (సూర్య) : అనుమతులు లేని అక్రమ ఇటుక భట్టీల నిర్వాహకులు, చెరువులను కుంటలను కూడా వదలకుండా, టిప్పర్లకొద్దీ, నల్లరేగడి మట్టిని తరలిస్తున్న అధికారులు మాత్రం, పట్టించుకోకపోవడం, హాస్యస్పదంగా మారింది. తొర్రూరు మండలం పత్తేపురం గ్రామ శివారులో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన, అక్రమంగా ఇటుకబట్టిని ఏడుకొండలనే నిర్వాహకుడు, ఏర్పాటు చేసుకొని, గత మూడు రోజుల క్రితం మండల అధికారులకు చేతివాటం అందించి, గుర్తురు గ్రామంలోని ఓ కుంట నుండి, టిప్పర్ల సహాయంతో, 300 ట్రిప్పుల నల్ల రేగడి మట్టిని తరలించి పత్తేపురం ఊరు చివరన అక్రమంగా, డంపు చేసుకున్నాడు., ఈ మట్టి తరలింపుకు, సంబంధిత మండల అధికారులకు తగినంత పైకం అందించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మట్టి దందా, నిర్వాహకులకు గాని, అక్రమ ఇటుక బట్టి యజమానికి గాని, ఎలాంటి అడ్డు అదుపు లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. గ్రామాల్లో రైతులు పంట పొలాలకు, నల్లరేగడి, కావాలని అడిగినా అధికారులు ఎలాంటి అనుమతులు, ఇవ్వకుండా, ఇలాంటి అక్రమార్కులకు మాత్రం, అనుమతులు ఇచ్చి, ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో గండి కొడుతూ, అక్రమ ధనార్జనే ధ్యేయంగా, అటు మైనింగ్ అధికారులు ఇటు రెవెన్యూ అధికారులు, పనిచేయడం చర్చనీయాంశంగా మారింది. అక్రమంగా ఇటుక బట్టీలకు, అక్రమ కలప రవాణా కూడా జరుగుతున్న, అటు ఫారెస్ట్ అధికారులు గానీ, ఇటు మైనింగ్ అధికారులే కానీ, పర్యావరణ అధికారులు కానీ, విద్యుత్ అధికారులే కానీ, బర్నింగ్ చేయుటకు ఎలాంటి అనుమతులు లేకున్నా, అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. దీనికి కారణం, అధికారులు, అవినీతి కూరల్లో చిక్కుబోవడమే, ఈ దందాలకు మూలమని, స్థానిక ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. మట్టి తరలింపుకు, లోకల్ అనుమతులు ఏమైనా ఉన్నాయా అని, ఇటుక బట్టి నిర్వాహకుని పత్రికా ప్రశ్నిస్తే, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం, గమనార్హం. ఇంత జరుగుతున్న, మండల అధికారులు, ఉలుకు పలుకు లేకుండా, చోద్యం చూడడంతో, ప్రజలు నివ్వరపోతున్నారు. ఈ అధికారుల తీరు చూస్తుంటే అందిందంతా అందుకో, అక్రమ దందా నడుపుకో, అన్న చందంగా అధికారులు తీరు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది.కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి, అక్రమ నల్ల మట్టి దందా, చేసిన అక్రమార్కుని పై, ఆ దందాకు కొమ్ముకాస్తున్న అధికారులపై అక్రమ ఇటుక బట్టి నిర్వాగుడిపై, విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని, ఈ అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి

వరంగల్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై 101 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 44, పిడి హౌసింగ్ 11 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించి46 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిసూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అను రాధ, డీసీఓ నీరజ,జిల్లా బి.సి.వెల్ఫేట్ అధికారి పుష్పలత, డిఇఓ జ్ఞానేశ్వర్



తదితర జిల్లా అధికారులు, ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# పుష్కరాల నిర్వహణ అనుభూతిని మిగిల్చింది

### విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె





భూపాలపల్లి సూర్య ప్రతినిధి కాళేశ్వరం మే 26 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల నిర్వహణ ఒక అనుభూతిని మిగిల్చిందని కలెక్టర్, రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు అన్నారు. కాళేశ్వరంలో 12 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన సరస్వతి పుష్కరాలు సోమవారం విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణలో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయడం ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. గత 12 రోజులుగా లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని భద్రత, శుభ్రత, వైద్య సేవలు, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలలో అన్ని విభాగాల సిబ్బంది కృషిని కలెక్టర్ ప్రశంసించారు. పుష్కరాల ఉత్సవాన్ని మరింత ప్రత్యేకంగా సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం భక్తులను మంత్ర ముగ్ధులను చేసిందని ఈ హారతిని నిర్వహించిన కాశీ పూజారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో పాలుపంచుకున్న ప్రతి శాఖ అధికారులకు, మీడియాకు, సేవలందించిన స్వచ్ఛంద సంస్థల సభ్యులకు శాంతి పూర్వకంగా పాల్గొన్న భక్తులకు కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వకం కృతజ్ఞతలు తెలిపారు. పుష్కరాలు ప్రశాంతంగా ముగియడం జిల్లా పౌరుల క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ అర్బన్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసు కుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.85 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి లో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్‌ ఆయా శాఖల జిల్లా అధికారులందరితో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉప కులాల వారీగా పారదర్శకంగా యువ వికాసం యూనిట్లకు అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని, అధికారులు సమష్టిగా పని చేసి, అర్హులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి





## జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే26, మేజర్ న్యూస్ సూర్య: రానున్న వర్షాకాలంలో ముంపు నివారణకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో రానున్న వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణిలతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిధిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జి లు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనంగా ఉన్న చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని,రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, డి వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో మురుగు నీటి నిలువలు లేకుండా డ్రైనేజ్ వ్యవస్థను పూటిక తీతతో పాటు పారిశ్యుధ్యం నిర్వహణ జరగాలన్నారు. సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరపున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .



# ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు, సూర్యప్రతినిధి మే 26 (మేజర్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్కాన్ ఇన్‌స్టాల్‌కి టిఎస్ఐఎండిసి గ్రీన్ సిగ్నల్ పాత మిషన్ ని తొలిగించేందుకు బయో మెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆమోదం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: మరో 15 రోజుల్లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో కొత్త సిటీ స్కాన్ ఇన్స్టాల్ ప్రక్రియ పూర్తి అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇఆర్బిఐఎస్ కంపెనీ కీ సంబంధించిన కొత్త సిటీ స్కాన్ మంజూరు అయినప్పటికీ పాత స్కాన్ మిషన్ ఎలా పడితే అలా తొలగించి పక్కన పెట్టడం వల్ల ఆసుపత్రి లో ఉన్న వారికీ రెడీయేషన్ ఇబ్బందులు ఎదురవుతాయని ఇన్ని రోజులు కొత్త మిషన్ ని ఇన్స్టాల్ చేయలేదన్నారు. బయో.మెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆసుపత్రి ని సందర్శించి కొత్త మిషన్ ఏర్పాటు కు సంబందించిన అంశాలను పరిశీలించి పాత మిషన్ ను జాగ్రత్త గా ఎలాంటి రెడీయేషన్ ఇబ్బందులు తలేత్తకుండ తొలగించాలని రిపోర్ట్ ఇచ్చిన అనంతరం గత వారం పాత మిషన్ తొలిగించి కొత్త ది ఇన్స్టాల్ చేసేందుకు అనుమతి లభించిందని తెలిపారు. ఈ ప్రక్రియ నేటి నుండి మొదలు అవుతుందని కలెక్టర్ తెలిపారు . ప్రక్రియ పూర్తి అవ్వడానికి 15 రోజులు పడుతుందని, ఆ తర్వాత నిరుపేద రోగులకు సిటీ స్కాన్ సేవలు అందుబాటులో వస్తాయని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

## ఇంటర్వ్యూల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్

ఏటూరునాగారంమే 26.మేజర్ న్యూస్ సూర్య: రాజీవ్ యువ వికాసం స్కీంకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాయంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కాగా, మండలంలోని ఏటూరునాగారం, అల్లంవారిఘణపురం, చల్పాక, రొయ్యూర్, ముళ్లకట్ట, శంకరాజుపల్లి గ్రామాల్లోలకు చెందిన దరఖాస్తుదారులకు ఎస్బీఐ బ్యాంక్ అధికారులు సిబ్బంది స్క్రీనింగ్ టెస్ట్ ను ప్రక్రియ నిర్వహించారు. అయితే, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఈ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఎస్బీఐ మేనేజర్, అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# గొత్తికోయ గూడెంలో వైద్య శిబిరం



## వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలి డాక్టర్ చీర్ల శ్రీకాంత్

వెంకటాపూర్(రామప్ప) మే 26మెజర్ న్యూస్ సూర్య: అడవి ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయలు వర్షాకాలం లో తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం శివారు అడవి ప్రాంతంలో ఎనిమిది కిలోమీటర్లు దూరంలో గల తొర్రి చింతల పాడు, రోల్ బండ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయ గూడెంలో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్ వైద్య సిబ్బందితో కలిసి వేరువేరుగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గూడెంలో నివాసం ఉంటున్న వారందరిని పరీక్షించి అవసరమైన 62 మందికి పరీక్షలు చేసి మందులను అందజేశారు. గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన టీకాలను వేశారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో అడవి ప్రాంతంలో దోమల బెడద



ఎక్కువగా ఉంటుందని వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యంతో డయేరియా ఎక్కువగా ఉంటుందని దానిని నివారించేందుకు కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య కార్యకర్తను,గాని మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సంప్రదించి వైద్య సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో (ఏం ఎల్ హెచ్ పి) నవీన్ కుమార్, (హెల్త్ అసిస్టెంట్)మోతిలాల్,ఏఎన్ఎం లు అనురాధ,స్వప్న, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ, పాల్గొన్నారు.

# మొరం దందాను అరికట్టాలని తహశిల్దార్ కు వినతి పత్రం

రేగొండ, మే 26, మేజర్ న్యూస్ (సూర్య) : అక్రమ మొరం దందాను అరికట్టి కుంటను కాపాడాలని రేగొండ తహశిల్దారుకు రావులపల్లి ఎస్సీ కాలనీ వాసులు సోమవారం వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్ళితే.. మండల కేంద్రంలోని రావులపల్లిలో గల లంబడి కుంటలో అక్రమంగా మొరం దందా నిర్వహించడం వల్ల పర్యావరణానికి హానికరంగా మారుతుందని దానిని అడ్డుకొని కుంటను కాపాడాలని ఆ కుంట పరిధిలోని ఎస్సీ కాలనీ వాసులు తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది వ్యక్తులు చెరువులోని మొరం ను అక్రమంగా అమ్ముకుంటూ చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని, దళిత కాలనీలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకోవడానికి స్థలం లేకుండా చెరువులు గుల్ల చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి చెరువులు కాపాడాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పెండెల రవి,రత్న మల్లయ్య,మేకల పోషాలు,పెండల చిరంజీవి, మేకల రాజు, పెండెల రాజు,రత్న మొగిలి, రత్న మధు, మేకల శివ, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మారంగా రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు



తాడ్వాయి మే26 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకున్న రాజీవ్ వికాసానికి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలోని మేడారం, కామారం పీటి తాడ్వాయి, కాటాపూర్, రంగాపూర్ , బీరెల్లి,దామెరవాయి, నర్సాపూర్ ,అంకంపల్లి, ఊరటం,పంబపూర్, గంగారం గ్రామ పంచాయతీల వారీగా రాజీవ్ యువ వికాసానికి ఎంపీడీవో సుమనా వాణి, కెనరా బ్యాంకు మేనేజర్ రవికిరణ్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి, ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. మిగతా వారికి నేడు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీధర్ రావు,పంచాయతీ సెక్రటరీలు,రాజశేఖర్,సతీష్ కుమార్,చందులాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా 9వ ర్యాంకు సాధించిన కుష్వంత్ కు సన్మానం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 26 మేజర్ న్యూస్: ఎయిమ్స్ న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ పీజీ ఎంట్రెన్స్ 2025 ఫలితాలు శనివారం విడుదల కాగ ఈ ఫలితాలలో భూపాలపల్లి పట్టణానికి చెందిన ఎంపటి కుశ్వంత్ కు ఆల్ ఇండియా స్థాయి లో 9 ర్యాంకు సాధించాడు.ఈ సందర్భంగా భూపాలపల్లి బీసీ సంఘం నాయకులు భీమనాధుని సత్యనారాయణ ఆధ్వర్యంలో కుష్వాంత్ ను సోమవారం అతని స్వగృహంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా భీమనాధుని సత్యనారాయణ మాట్లాడుతూ తండ్రి చిన్నప్పుడే మరణించినా తల్లి అనిత మిషన్ కుట్టుకొని ఇద్దరు కు మారులను లను చదివించారని ఢిల్లీలోని ఏఐఐ ఎంఎస్ మెడికల్ కాలేజీలో 2019లో ఎంబీబీఎస్ సీటు సాధించినప్పుడు భూపాలపల్లి సింగరేణి కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం. కుష్వంత్ కు ఆర్థిక సాయం చేసి ఎంబిబిఎస్ పూర్తి అయ్యేందుకు సహకరించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పీజీ ఫలితాలలో తొమ్మిదవ ర్యాంకు సాధించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో చుక్కల రాజకుమార్ రాజేందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలి




రాయపర్తి, మే 26(మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా పరిషత్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ వి బి శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్ టీచర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోఉపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు రోజారాణి,ఉప్పలయ్య,నర్సింహులు, యోగశ్రీ,ఉమాదేవి, శోభా,వివేక్, లక్ష్మీ, స్వాతి, నరేష్,శ్రీదేవి,సహిస్తబేగం, రాధ, సి ఆర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల సందర్భంగా స్వామివారి లడ్డూ ప్రసాదానికి భలే గిరాకీ



**లడ్డు తయారీలో ప్రతిరోజు 180 మందికి పైగా మహిళలు**

**12 రోజుల పుష్కర సమయంలో లక్షలాదిగా లడ్డూలు పులిహోర ప్యాకెట్ల విక్రయం**

**పూర్తిస్థాయిలో భక్తులకు అందని లడ్డూ, పులిహోర ప్యాకెట్లు ప్రసాదం తీసుకోకుండానే వెనుదిరిగిన భక్తులు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి, కాళేశ్వరం మే 26 మేజర్ న్యూస్: కాళేశ్వరం సరస్వతి పుష్కరాల సందర్భంగా స్వామివారి లడ్డూ ప్రసాదం పులిహోర





ప్యాకెట్లకు భలే గిరాకీ ఏర్పడింది. పుష్కరాల సందర్భంగా ప్రసాదానికి డిమాండ్ పెరుగుతుందనే ఉద్దేశ్యంతో అధికారులు ముందస్తుగా లడ్డూ పులిహోర తయారీ కోసం సుమారు 180 మంది మహిళలలనూ లడ్డు తయారీ కోసం వినియోగించినప్పటికీ డిమాండ్ కు తగ్గట్టుగా లడ్డు పులిహోర ప్యాకెట్లను అందించలేకపోయారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులు స్వామి వారి ప్రసాదంగా భావించే లడ్డు పులిహోర ప్యాకెట్లను తీసుకోకుండానే వెనుతిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తుల రద్దీ కూడా పెరగడంతో రాత్రి నుండి ఉదయం వరకు తయారుచేసిన లడ్డూలు మధ్యాహ్నం వరకే భక్తులకు అందుబాటులో ఉన్నాయి. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు నిరాశే మిగిలింది.



## వజ్రోత్సవాలను విజయ వంతం చేయాలి

**టీయూడబ్ల్యూజే - హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిఆర్.లెనిన్**

**ఈనెల 31 హైదరాబాద్ జలవిహార్ లో జరిగే వజ్రోత్సవాల పోస్టర్లను అరుణ కన్వెన్షన్ హాల్ లో ఆవిష్కరణ చేసిన లెనిన్, నాయకులు**



ఏటూరునాగారం: మే 26.మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈనెల 31వ తేదీన హైదరాబాద్ జలవిహార్ జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని అరుణ కన్వెన్షన్ హాల్లో టీయూడబ్ల్యూజే - హెచ్143 ములుగు జిల్లా కన్వీనర్ దూడబోయిన రాకేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. టీజేఎఫ్ వజ్రోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ.. ములుగు జిల్లా తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా ములుగు జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పనిచేశారని ఆయన అన్నారు. ఈ వజ్రోత్సవాలకు ప్రతి ఒక్కరు తరలిరావాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అక్రిడేషన్ కార్డులను గతంలో కంటే ఐదు రెట్లు ఎక్కువగా పెంచుకున్నామన్నారు. మనమంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం సబ్ డివిజన్ సమన్వయ కమిటీని ప్రకటించారు. ములుగు జిల్లా కో కన్వీనర్లుగా ఎండీ. అఫ్జల్, నూక ప్రభాకర్, బాచినేని ప్రవీణ్, వసంత రమేష్, సభ్యులుగా అలువాల శ్రీనివాస్, జూపాక కృష్ణ, వేమ సురేష్, ఎండీ ఇషాక్, పసుపులేటి సతీష్, పాషా, కలకోట సంతోష్, బేతంచర్ల అశోక్, పర్వతాల లాలయ్య, గంట సర్వేశ్వరరావు, ఠాకూర్ ప్రతాప్, చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ సత్యం, బట్టు గోపి, సుధాకర్, మహేష్, మల్లేష్, షాయక్, తిరుమల్, వసంత రమేష్, సాయి, మాదరి సురేష్, దామోదర్, వేణు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారయత్నం

**అడ్డుకోబోయిన భర్త పై దాడి**

**దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు**

గీసుగొండ మే26 మేజర్ న్యూస్(సూర్య): కిరాణం షాపులోకి వెళ్లి ఘర్షణకు దిగి మహిళ పై దాడి చేసి అత్యాచార ప్రయత్నం,అడ్డుకోబోయిన మహిళ భర్త పై దాడి చేసిన ఘటన మనుగొండ గ్రామంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మనుగొండ గ్రామానికి చెందిన మేకల రాజ్ కుమార్,కొమ్ము పవన్ ఇద్దరు వ్యక్తులు యంబాడి సామ్రాజ్యం కిరాణం షాపులోకి వెళ్లి వారి కొడుకు నరేందర్ తో గొడవ పడుతుండగా,సామ్రాజ్యం ఇక్కడ ఎందుకు గొడవ చేస్తున్నారు అని అడగగా మేకల రాజు కుమార్ ఆమెను నానా బూతులు తిట్టి, ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించి,ఆమె చీర





లాగి విచక్షణ రహితంగా ఎడమ కాలు పిక్క కొరికి,ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించగా ఆమె భర్త శంకర్ అడ్డుపడగా రాజ్ కుమార్,పవన్ కళ్యాణ్ అను వ్యక్తులు విచక్షణ రహితంగా దాడి చేశారని,అతని ఎడమ చెవు,ఎడమ చేయి కండలు మేకల రాజకుమార్ నోటితో కొరికి గాయపరిచారని,ఎప్పటికైనా తమను చంపుతామని రాజ్ కుమార్,పవన్ కల్యాణ్ బెదిరించినట్లు యంబాడి సామ్రాజ్యం ఇచ్చిన దరఖాస్తు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఏ.మహేందర్ తెలిపారు.

# గిరిపుత్రుల ఆర్థిక అభివృద్ధికి

# ఇందిరా సౌర గిరి జల వికాసం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: గిరి పుత్రుల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాసమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐటిడిఎ పి ఓ చిత్రా మిశ్రా, జిల్లా ఫారెస్ట్ అధికారి అనూజ్ అగర్వాల్ పాల్గొని ఇందిరా సౌర గిరి జలవికాసం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్వోఎఫ్ ఆర్ కింద గిరిజనులకు కేటాయించిన భూములలో సాగుచేసేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినట్లు తెలిపారు. గిరిజనుల సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమం అని వారు పేర్కొన్నారు. ఈ పథకం ముఖ్యంగా అటవీ హక్కుల చట్టం కింద భూములు పొందిన గిరిజన రైతులకు సాగునీరు, విద్యుత్, ఉద్యాన పంటల సాగు వంటి సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పథకాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఐటిడిఎ పీ ఓ మాట్లాడుతూఅటవీ హక్కుల చట్టం కింద భూములు పొందిన గిరిజన రైతులు పోడు భూములపై సాగు చేసే గిరిజన







రైతులను ఎంపిక చేయుటలో కమిటీ ఏర్పాటు చేసి మండల స్థాయిలో 9 మంది సభ్యులతో కూడిన కమిటీ లబ్ధిదారులను గుర్తిస్తుందని, కమిటీలో ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారి, అటవీ శాఖ అధికారి, ఐటీడీఏ ప్రతినిధి, స్థానిక ప్రజాప్రతినిధులు ఉంటారని వారు పేర్కొన్నారు. జిల్లాలో 212 మంది రైతులకు గాను 584 ఎకరాల భూమి ఉందని జిల్లా వ్యాప్తంగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించడానికి ప్రత్యేక సర్వేలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం యొక్క లక్ష్యాలు 5 హెచ్పి నుండి 7.5 హెచ్పి సామర్థ్యంతో కూడిన సౌర పంపుసెట్లు ఉచితంగా అందించడం,బోరు బావులు తవ్వించడం , డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడం, ఉద్యాన పంటల సాగుకు అవసరమైన మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి సాగు రైతులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూతనంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమై, 2029-30 వరకు పరి పూర్ణ స్థితి లో అమలులో ఉంటుందని, ఐదేళ్లలో రెండున్నర ఎకరాలకు ఒక్క యూనిట్ చొప్పున తీసుకుని ఒక్కొక్క యూనిట్ కి 6 లక్షల చొప్పున జీరో సబ్సిడీ కింద మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా పొందిన రైతుల భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం ఈ పథక రూపొందించడం జరిగిందని అన్నారు. పథకం అమలుకు వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, నీటి పారుదల, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిపిఓ కల్పన, ఆర్టీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం**

**లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం**

**శిక్షణ కోసం 225 మంది దరఖాస్తు**

**50 రోజుల పాటు సర్వేయర్ ల శిక్షణ కార్యక్రమం**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**

జనగామ అర్బన్, మే 26, మేజర్ న్యూస్ సూర్య: పౌరుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డు చట్టం - 2025ను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా





అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ మెటీరియల్ ను సర్వేయర్ లకు అందించి, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)₹ మాట్లాడుతూ లైసెన్సు సర్వేయర్ లుగా శిక్షణ పొందేందుకు గాను ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన జిల్లాకు చెందిన 225మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని తెలిపారు. ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్ లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణను విజయ వంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ మన్యంకొండ, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# చివరి రోజు పుష్కరాల్లో ప్రముఖుల సందడి








భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 26 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల్లో భాగంగా చివరి రోజు సోమవారం ప్రముఖులు సందడి చేశారు. సీఎస్ రామ కృష్ణా రావు దంపతులు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ దంపతులు, దర్శించుకుని పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వేద పండితులు వడివట్టం, మేళ తాళాలతో ఆహ్వానం పలికారు ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ షాఖ డైరెక్టర్ వెంకట్ రావు. లు వారికి సరస్వతి తల్లి చిత్రపటాన్ని అందించారు.








# జనగామ జిల్లా కలెక్టర్ కు వినతి





జనగామ టౌన్ మే 26 (సూర్య):-జనగామ పట్టణానికి చెందిన 53/1 సర్వేనెంబర్ సంజయ్ నగర్ గుండ్లగడ్డ ధర్మకంచ అంబేద్కర్ నగర్ రాజీవ్ నగర్ వార్డులకు విస్తరించి ఉన్న 53/1 సర్వేనెంబర్ గత ఐదు దశాబ్దాలుగా పట్టాలు లేకుండా నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు రిజిస్ట్రేషన్ చేసేలా ప్రత్యక్షంగా ఒకసారి పర్యటించి పూర్తిస్థాయిలో పట్టాలు అందించి రిజిస్ట్రేషన్ అయ్యేలా గౌరవ జనగామ జిల్లా కలెక్టర్ పిల్లల చదువుల కోసం ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం అదే విధంగా బ్యాంకు లోన్స్ కోసం అడుగుతే రిజిస్ట్రేషన్ లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు దయ తలచి రిజిస్ట్రేషన్ సమస్యను దయచేసి నిరుపేదలకు అండగా నిలువాలని మనవి ఇప్పుడూ జనగామ పట్టణ 53/1 సర్వే నెంబరు ప్రజలం వేడుకుంటున్నాంఇట్లు జనగామ అమ్మ ఫౌండేషన్మంతెన మణికుమార్ పండగ నరేష్నల్ల వినోద్ మేకల సమ్మయ్యవంశీ కార్తీక్ పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా కలెక్టర్ కు వినతి



జనగామ టౌన్ మే 26(సూర్య):-జనగామ జిల్లా కలెక్టర్ కి .ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమం ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకువెళ్లి అనేక రకాల ఉద్యమాలను నిర్వహించిన ఉద్యమకారుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల వాగ్దానం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని లేదా డబల్ బెడ్ రూమ్ రాజీవ్ యువ వికాసం తో ఆర్థిక సాయం గుర్తింపు కార్డులు జారీ చేసి 25 వేల పెన్షన్ అందించాలని మనవి తెలంగాణ ఉద్యమకారులు మహిళలు ఇందులో భాగస్వామై ఇలాంటి లాభంపేక్ష లేకుండా ఆర్థికంగా విలువైన సమయాన్ని అందించి తెలంగాణ ఉద్యమ నడిపించి వారి ఉపాధి లేకుండా పూర్తిగా ఆర్థికంగా విలువైన సమయాన్ని కేటాయించి ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా పక్షాన వేడుకుంటున్నాం దయచేసి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేసేలా గౌరవజనగామా జిల్లా కలెక్టర్ వెంటనే ఉద్యమకారులకు న్యాయం చేయవలసిందిగా వేడుకుంటున్నాం అర్హులైన వారికి వెంటనే అభివృద్ధి ఫలాలు అందేలా చూడాలని మనవి.ఇట్లు మీ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా మంతెనమణికుమార్పెద్దజు జగదీష్ ఎనుతల సోమేశ్వర్ మద్దోజు గంగ భవాని పండుగ నరేష్ దూసరి శివకృష్ణ నల్ల వినోద్ గండి నాగరాజు వంగ భీమ్ రాజ్ ముక్క స్వామి ఉద్యమకారులు పాల్గొన్నారు.

# యువతరం కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావాలి



**- సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బిరెడ్డి సాంబశివ**

మరిపెడ,మే 26,మేజర్ న్యూస్(సూర్య):నేడు దేశంలో పాలకులు మత ఛాందసవాదం రాజకీయాలు కొనసాగుతున్న సందర్భంలో ఈ సంకష్టమైన రాజకీయ పరిస్థితులను ఎదిరించటానికి యువతరం రాజకీయాల్లోకి రావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బిరెడ్డి సాంబశివ అన్నారు.జిల్లా రాజకీయ తరగతుల్లో భాగంగా సోమవారం రెండో రోజు భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర,గత పోరాటాల అనుభవాలు అనే అంశంపై క్లాసు బోధించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అభివృద్ధి కోసం పోటీ పడుతుండగా మన దేశంలో కులాలు,మతాలు ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని పాలకుల విధానాలపై మండిపడ్డారు.దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి యువత ఉగ్రవాదం వైపు అడుగులు వేస్తున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఆకలి దరిద్రం పేదరికం అంటరాని తనం అసమానతలుఎదుర్కొంటున్న యువత గత్యంతరం లేని పరిస్థితులలో చెడుదోవ పడుతున్నపరిస్థితులునెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ సంపదనంత పెట్టుబడిదారులకు భూస్వాములకు దరతత్వం చేస్తున్న పాలకులు ప్రజల సమస్యలను పరిష్కరించలేక పోతున్నాయన వివరించారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరకు ఉద్యోగాలు భర్తీ చేసిన,బయ్యారం లాంటి ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు.రానున్న కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాలు పెద్ద ఎత్తున ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గుణగంటి రాజన్న, సూర్నపుసోమయ్య,కుంట ఉపేందర్,కందునూరి శ్రీనివాస్,జిల్లా కమిటీ నాయకురాలు కందనూరి కవిత,గార్ల మండల కార్యదర్శి అలువాల సత్యవతి,మరిపెడ మండల కార్యదర్శి ఉండగాని మధుసూదన్,బాణాలరాజన్న,దుండి వీరన్న,జిన్నా లచ్చయ్య,బోడపట్ల రాజశేఖర్,కొండ ఉప్పలయ్య,కందాల రమేష్, తర్వాత దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



**రైతులు పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలి**

**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**రైతులకు పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ**

కేసముద్రం, మే 26: రైతులు ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీ మీద రైతులకు పచ్చిరొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆగ్రోస్ రైతు కేంద్రాలు, వ్యవసాయ సహాయ సహకార సంఘాలు,రైతు ఉత్పత్తి సంఘాలలో పచ్చి రొట్టె ఎరువులు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు విపరీతంగా రసాయనిక ఎరువుల వాడకం వలన భూసారం తగ్గి పంట దిగుబడులు తగ్గుతాయిని, రైతులు పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు.మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న మాట్లాడుతూ.. పచ్చి రొట్ట ఎరువులు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకెళ్లి ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద టోకెన్ పొంది పచ్చిరొట్ట కేటాయించిన సెంటర్ వద్దకు వెళ్లి సబ్సిడీ జీలుగా విత్తనాలను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కేసముద్రం ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పిఏసిఎస్ ధన్నసరి ఉపాధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జిల్లా ట్రాన్స్ పోర్ట్ డైరెక్టర్ రావుల మురళి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు తోట వెంకన్న, ఆగ్రోస్ నిర్వాహకులు గోపాల వెంకట రెడ్డి,రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేందర్, సాయి చరణ్, రవివర్మ, లావణ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.మండల వ్యవసాధికారి బి.వెంకన్న మాట్లాడుతూ...వానకాలం 2025 సీజన్ కు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు జీలుగ విత్తనాలు 50 శాతం రాయితీ పైన ఒక కిలో జీలుగ విత్తనాల పూర్తి ధర రూ142.50, ఇందులో 50 శాతం రాయితీ ధర రూ.71.25 పోను రైతు చెల్లించవలసిన ధర రూ.71.25 వెరసి 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా (ఎకరానికి 12 కిలోల విత్తన మోతాదు చొప్పున రెండున్నర ఎకరాలకు సరిపోవును), పూర్తి ధర రూ.4275 అని దీనిలో 50 శాతం రాయితీ రూ. 2137.50 పోను రైతు చెల్లించవలసిన ధర రూ. 2137.50 అని తెలిపారు.ఇట్టి జీలుగ విత్తనాలను పొందుటకు కేసముద్రం మండలంలో భూమి ఉన్నటువంటి రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, ఖచ్చితంగా రెవెన్యూ పట్టా పాస్ పుస్తకము/ అటవీ పట్టా పాస్ పుస్తకం యొక్క జిరాక్స్ కాఫీలతో తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి, సబ్సిడీ కూపన్ పొంది, అదే రోజున అట్టి కూపన్ ను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు,రైతు ఉత్పత్తి సంఘాలు కేసముద్రం మండలంలో సమర్పించి నాన్ సబ్సిడీ డబ్బులు చెల్లించి, సబ్సిడీ జీలుగా విత్తనాలను పొందాలని, అట్టి కూపన్ అదే రోజున మాత్రమే చెల్లుబాటు అవుతుందని,మరుసటి రోజు చెల్లుబాటు కాదని, విషయాన్ని రైతు సోదరులు గుర్తించు కోవాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు.

# శ్రీ దత్త హ్యూమన్ సర్వీస్ వాలంటీర్లు,దత్త భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం...



కేసముద్రం, మే 26: మైసూరు అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 83వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శ్రీ దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు,దత్త భక్తుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అనంతరం సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, మదూరి లింగమూర్తి, డాక్టర్ ఉప్పల ఏకాంతం, లేగల విజయభాస్కర్ రెడ్డి, ఉప్పల వంశీ కుమార్, శీలం శ్రీనివాస్,గుగులోతు విజయ్, పూర్ణ కంటి భాస్కర్, సోమేశ్వర్, కన్న వేణు, పిల్లి సంతోష్, డాక్టర్ సునీల్ కుమార్, ఆగే చిన్న వెంకన్న, రావుల విశ్వేశ్వర్, అక్షయ్, రామ్ తేజ్ నమన్ దత్త, ఆనంద్ దత్త తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ వివేక్ ను కలిసిన గొల్లపల్లి మహేందర్ గౌడ్..



కేసముద్రం,మే 26:ఇటీవల కేసముద్రం మండల తహసీల్దార్ గా వివేక్ బాధ్యతలు స్వీకరించగా సోమవారం కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ తహసీల్దార్ వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మహమూద్ పట్టణం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్ట గడుపుల యాకూబ్, రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య మాలు, యూత్ కాంగ్రెస్ కేసముద్రం పట్టణ అధ్యక్షులు ఎండి. రియాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి..



కేసముద్రం ,మే 26: విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని నారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం బాధితుడు కేతిరి శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేతకు వెళ్ళిన గేదె సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వెతకగా గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద మృతి చెంది ఉన్నదని తెలిపారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహించి ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు పై పెట్టకపోవడంతో గేదె విద్యుత్ షాక్ గురై మృతి చెందిందని బాధితుడు ఆరోపించారు. సుమారు రూ.30 వేల విలువగల గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందిందని,తమకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితుడు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# పాఠశాలలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం




తరిగొప్పుల మే 26 మేజర్ న్యూస్ సూర్య మండల కేంద్రంలోని ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాహెజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు అబ్దుల్ నాగారంలో సోమవార రోజున విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్‌హెఇండియా సమ్మర్ క్యాంపు వినూత్నమైన కార్యక్రమాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ గ ఆధ్వర్యంలో మే 8 త నుండి 26 వరకు15 రోజుల పాటు జరిగిన వేసవి శిబిరాల వినోద కార్యక్రమం తో ముగిసాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులు వివిధ ప్రదర్శన కళలను నేర్చుకోవడంలో చాలా ఆనందంగా గడిపారు.ఈ వేసవి శిక్షణా శిబిరం సెలవులలో విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు మరింత దోహదం చేస్తూ ఉత్సాహపరిచింది.ముగింపు రోజున శిబిరం యొక్క ఆనందం రెట్టింపు అయి,ఆనందంగా నేర్చుకుంటున్నందుకు వారిని ప్రతి ఒక్కరూ అభినందించారు.విద్యార్థులు తమ ప్రతిభను అందరి ముందు చాలా శ్రద్ధగా ప్రదర్శించారు. ఒరిగామి, సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, ధ్యానం,కరాటే,గణిత మూలాలు,యోగ,ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేసాయని అన్నారు. శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు, క్రమశిక్షణ అలవర్చుకొన్నారు, విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే క్రమబద్ధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని.పాఠశాలలోని అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని,ఈ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అర్జుల సంపత్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గొపగాని సంధ్య,గునిగంటి యాదగిరి, భీమ్ రెడ్డి రవీందర్ రెడ్డి, నాగపురి వీరస్వామి,యాటేల్లి విక్రాంత్, ఎర్రవల్లి ప్రదీప్ సంపత్ కుమార్ సుదర్శన్ బాబు రాకేష్ నాగజ్యోతిమరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న స్వామి బోనమెత్తి సందడి చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**డప్పు సప్పులతో, మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం పలికిన గొల్ల కురుమలు.**



హసన్‌పర్తి, మే 26, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని హసన్పర్తి శ్రీ బీరన్న ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవంలో సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి గొల్ల గొంగడి కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం గొల్ల కురుమ ఏర్పాటు చేసిన బోనాలను ఎమ్మెల్యే నాగరాజు ఎత్తారు హసన్పర్తిటౌన్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..గొల్ల కురుమ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వీరన్న కామారాతి బోనాల పండుగ పాల్గొని బోనమెత్తి ఆలయంలో ప్రత్యేక పూజ స్వామి వారి ఆశీస్సులు పొందడం నాకు చాలా సంతోషంగా అనిపించింది. అలాగే గుడి కి వచ్చే కచ్చ రోడ్డుకు 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేసి విధంగా కృషి చేస్తానని గొల్ల కురుమ సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, ఆత్మకూరు ఏఎంసీ వైస్ తంగెళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, ఎల్ఐసి వెంకన్న గౌర్రె కిరణ్ తాళ్ల మధు, మాజీ దేవస్థానం చైర్మన్లు అరెల్లి వెంకట స్వామి, జన్ను రవీందర్, బస్సురి శ్రీనివాస్, డైరెక్టర్లు కనపర్తి రాజు, వేల్పుల సాంబయ్య, కొండమీది సంతోష్, శీలం రమేష్, సురేష్ నాయకులు మేకల ఆనంద్, పోతరాజు ప్రభాకర్, ననంశెట్టి స్వామి, పెద్దమ్మ నరసింహా రావు, వేల్పుల సంపత్, సాయిని రామ్ రాజు వల్లల గంగన్న, పార్న సతీష్, గరిగే రాజు రామంచ ఐలయ్య, సందరాజ్ సంతోష్, పల్లపు అనూష, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గొల్ల, కురుమ కులస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయం.. అద్భుతం..



### ఘనంగా జెడ్పీహెచ్ ఎస్ కొప్పుల 2004-05 ఎస్సెస్సీ బ్యాచ్ స్టూడెంట్స్ గెట్ టు గెదర్

### మధుర స్మృతులను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు

### నాటి గురువులకు ఘన సన్మానం..

శాయంపేట, మే 26, మేజర్ న్యూస్ సూర్య : ఆత్మీయ పలకరింపులు.. ఆలింగనాలు..ఎన్నో జ్ఞాపకాలు.. చిన్నప్పటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు పూర్వ విద్యార్థులు. శాయంపేట మం డలం కొప్పుల గ్రామంలోని శ్రీ విద్యానికేతన్ ప్రాథమిక పా ఠశాల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకటో త రగతి నుంచి టెన్త్ వరకు చదువుకున్న వారంతా ఆదివారం హన్మకొండ జిల్లా పరకాలలోని లలితా కన్వెన్షన్ వేదికగా ఆ త్మీయ వేడుకలో కలుసుకున్నారు. 20...25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చిన్నప్పటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పో యింది. రెండు దశాబ్దాల క్రితం తమ జ్ఞాపకాలు, మధుర స్మృతులు, అనుభవాలనూ, అనుభూతులనూ కలబోసుకున్నా రు. చిలిపి పనులు, అప్పటి ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, ఆనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. ఒకరికొకరు పరిచయం చేసుకుని, వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కాగా, కార్యక్రమానికి హాజరైన గురువులపై పూలు చల్లుతూ ఆప్యాయంగా ఆహ్వానం ప లికారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించా రు. నేడు వారు తమకు చెప్పిన విద్యాబుద్ధుల వల్లే తామంతా ప్రస్తుతం ఇలా ఒక్కో రంగంలో రాణిస్తున్నామని, మీ ఆశీర్వాదాలు, తమ తల్లిదండ్రుల ఆశీస్సుల ఉంటే మరింత రాణించి ఊరికి, మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.

తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా ఆఫీస్ అటెండర్ గా పనిచేసిన జహీర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం ఆ కుటుంబానికి దాదాపు రూ.15వేల ఆర్థికసాయం చేసి ఆదుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవీందర్ వినయ్ కుమార్, వాసుదేవ్, వేములపల్లి మొగిలి ఆడెపు ఆనంద్, మంద కొమురయ్య, కాడపాక సామెల్, అడిదెల మోహన్ రెడ్డి, కల్లెపు సమ్మయ్య, కొండేటి శ్రీనాథ్ రెడ్డి, తడుక భిక్షపతి, దాసరి ధనుంజయ, తోట కుమారస్వామి, అలువాల రాములు, పల్లెబోయిన రవి, కర్రు రమేష్, ఆకుతోట శంకర్, బొట్ల సాంబమూర్తి, బొట్ల జంపయ్య తోపాటు అటెండర్ జహీర్, తదితరులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. డీజె పాటలకు అనుగుణంగా స్టెప్పులు వేశారు. రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలిపాక సూర్యప్రకాశ్, తోకల సమ్మిరెడ్డి, ఆకుతోట రాజేందర్, వేములపల్లి రమ, ముప్పు స్వప్న తోపాటు పలువురు పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు స్వీకరించిన జాటోత్ హరీష్ నాయక్



కేసముద్రం, మే 26:కేసముద్రం మున్సిపాలిటీ చెందిన జాటోత్ హరీష్ నాయక్ సోమవారం నాడు వరంగల్ లో జరిగిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సమావేశంలో వరంగల్ జోన్ బ్రాంచ్ బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా వరంగల్ బ్రాంచ్ ఎండి శేఖర్ చేతుల మీదుగా హరీష్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, డీజీఎం సురేష్, డి ఎం వినయ్, శివలాల్ ఏ ఎమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సదస్సును విజయవంతం చేయాలి

### - 31 న పద్మశ్రీ అవార్డు అందుకుని ఢిల్లీ నుండి వరంగల్ కి వస్తున్న మంద కృష్ణ మాదిగ

### - ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున మాదిగ బిడ్డలు తరలి రావాలి

### - రుద్రపోగు సురేష్ మాదిగ



కమలాపూర్ మే 26 మేజర్ న్యూస్ సూర్య :- భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకొని ఈనెల 31న ఢిల్లీ నుండి వరంగల్ నగరానికి వస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి యావత్ మాదిగ జాతి బిడ్డలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, హనుమకొండ జిల్లా ఇన్చార్జి రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్ మాదిగ హాజరై పలు సూచనలు చేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం మాదిగ జాతి మరింత తలెత్తుకుని తిరిగేలా చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. జాతి ఔన్నత్యమే ముఖ్యంగా మందకృష్ణ మాదిగ ఉద్యమాలు నిర్వహించారని రాజకీయ పార్టీలు పదవుల ఎరవేసి ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన తలవంచని దీరుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ను ఆదర్శంగా తీసుకొని మిగతా కులాలలో ఉన్న రాజకీయ నాయకులు వారి కులాల్లో ఉన్న సమస్యలపై కొట్లాడడానికి ధైర్యంగా ముందుకు వస్తారని పేర్కొన్నారు. పోరాటాలతో ఎదైనా సాధించవచ్చునని నిరూపించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. అలాంటి గొప్ప పోరాట వీరుడికి వరంగల్ ఘన స్వాగతం పలుకుతుందన్నారు. అనంతరం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ అలాగే అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు నదునూరి ప్రసాద్ మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, మాట్ల రాజు మాదిగ, పెర్క చక్రపాణి మాదిగ, కుమార్ మాదిగ పాల్గొన్నారు.

## బడిబాట చేపట్టిన పెద్దకోడపాక పంతుల్లు

## గోవిందాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం



శాయంపేట, మే 26, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ విద్యాశాఖ సూచనల మేరకు పెద్ద కొడపాక ఉన్నత పాఠశాల ల ఉపాధ్యాయులు గోవిందా పూర్ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానంతరం విద్యార్థుల నమోదు కోసం గ్రామంలో బడి పాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా కలిసి డోర్ టు డోర్ ( ఇంటింటి ప్రచారం) క్యాంపెయిన్ చేస్తూ ఒకటి నుండి ఐదవ తరగతి చదువుతున్న పిల్లలను స్థానిక గవర్నమెంట్ పాఠశాలలోనే చేర్పించాలని, 6 నుంచి 10వ తరగతి చదువుతున్న వారిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దకోడపాక లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఒక జత యూనిఫామ్లు పాఠశాలకు చేరి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంగారు భవిష్యత్తును ఇస్తుందని తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వ పాఠశాలోనే తమ పిల్లలను చేర్పించాలని వేడుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో సుదీర్ఘ అనుభవమున్న నిష్ణాతులైన ఆంగ్ల మాధ్యమంలో బోధించే సత్తా గలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్తు కోసం బాటలు వేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలను డిజిటల్ మరియు స్మార్ట్ క్లాసులు, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టి, బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు కూడా అందజేయబడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నందున తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొడపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోతు సారయ్య నాయక్, గోవిందా పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ అశోక్ వసంత పాల్గొన్నారు.

# శ్రీ బీరన్న కామరాతి మహోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మర్తినేని ధర్మారావు





హసన్పర్తి, మే 26, మేజర్ న్యూస్ (సూర్య).హసన్‌పర్తి నగరంలో సోమవారం శ్రీ బీరన్న కామ రాతి కళ్యాణ మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు కురుమ-గొల్ల లగ్న బోనాలు కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ శాసనసభ్యులు మర్తినేని ధర్మారావు గారు పాల్గొన్నారు. అనంతరం శ్రీ బీరన్న దేవాలయాన్ని సందర్శించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ గారు,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ గారు, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, హసన్‌పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి కోయడ రాజు, కార్యదర్శి దాది మధుసూదన్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, దాడి రాజు, వేల్పుల మహేందర్, మారం కుమార్, మారం రాజేష్, శీలం బిక్షపతి, మారం శ్రీకాంత్, ప్రశాంత్, యాదవ, కురుమ సభ్యులు గ్రామ ప్రజలు, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ని సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్



నెల్లికుదురు మే26 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన చందా నరేష్ ని పిఎసిఎస్ చైర్మన్ కాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం మండల కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీ విధి నిర్వహణలో మా అవసరం ఉన్నట్లయితే తప్పకుండా అందిస్తామనిఅన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు మంద అశోక్,రాజు తదితరులు ఉన్నారు.

# కార్మిక చట్టాల పరిరక్షణపై ఉద్యమించాలి




కేసముద్రం, మే 26: ఏఐటియూసి అనుబంధ సివిల్ సప్లై హామాలీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా మహాసభ వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య అధ్యక్షతన సోమవారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో జరిగింది. మహాసభకు హాజరైన రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునిశ్వర్, ఏఐటీయూసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బి. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిం చాలని అన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను కుదించి, కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేవని, హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు రేషపల్లి నవీన్,మంద భాస్కర్, చొప్పరి శేఖర్, కాసు సాయి చరణ్, పెరుగు కుమార్,వీరవెల్లి రవి,వంకాయలపాటి జకరయ్య,రాజబోయిన శ్రీను, భానోత్ రాజు, ఎల్లుట్ల నారాయణ,అల్లరి నారాయణ, కొనుకటి మల్లారెడ్డి వెలిశాల ప్రభాకర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతే తన సంగీత సాహిత్యాలకు ఊపిరి...

# సమాజహితం కోసం 'లయన్స్ క్లబ్' పరితపిస్తోంది..



## -సినీ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో..
## ఘనంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారోత్సవం..

మహబూబాబాద్, మే 26, మేజర్ న్యూస్ (సూర్య):ప్రకృతి, సామాజిక మానవ సంబంధాలే తన సంగీతానికి, పాటలకు ఊపిరి అని ప్రముఖ సినీ సంగీత దర్శకులు భీమ్స్ సిసిరోలియో అన్నారు. ఆదివారం రాత్రి 'వీ' కన్వెన్షన్ లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ 2925-26 నూతన కార్యవర్గం లో అధ్యక్షులు గా డాక్టర్ బానోత్ వీరన్న, కార్యదర్శిగా పరకాల రవీందర్ రెడ్డి, కోశాధికారి గా కొండపల్లి కరుణాకర్ రెడ్డి లు ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. డాక్టర్ బానోత్ వీరన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భీమ్స్ సిసిరోలియో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహబూబాబాద్ ప్రాంతం అన్నా..ఇక్కడి ప్రజలన్నా తనకెంతో ఇష్టమని చెప్పారు. ఇక్కడి తిరుగాడిన ప్రకృతి,సామాజిక పరిస్థితుల ప్రేరణతో తన పాటలు, సంగీత నేపథ్యం ఉంటుందని పేర్కొన్నారు. తాను ప్రస్తుతం ఈ స్థాయికి ఎదగడానికి ఇక్కడ నుంచి లభించిన ప్రోత్సాహం, ప్రేరణే అని అన్నారు. మనుషులు నిత్యం ప్రేమాభిమానాల తో మసలుకోవాలని.. అప్పుడే ప్రతి ఒక్కరిలో మానసిక ఆనందం ఉంటుందని వెల్లడించారు.లేనిపోని అనుమానాలు, గొడవలతో మానసిక ఒత్తిడికి గురి కావడం వృధా అని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా జిల్లాలో సామాజిక సేవా నిర్వహిస్తూ అన్నీ వర్గాల ప్రజలకు మేలు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్నాయో వాటిని గుర్తించి స్వచ్ఛందంగా సౌకర్యాలు కల్పించాలనే లయన్స్ సంకల్పం గొప్ప విషయం అని వెల్లడించారు. డాక్టర్ వీరన్న నేతృత్వంలోని నూతన కమిటీకి కూడా లయన్స్ క్లబ్ సభ్యులంతా సహకారం అందించి రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. క్లబ్ ఇన్సలేషన్ చైర్మన్ డాక్టర్ చాపల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ నూతన కమిటీ చేత వీజీజీ 1 నరహరి సుధాకర్ రెడ్డి పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.గత ఏడాది చేపట్టిన కార్యక్రమాలను కార్యదర్శి నివేదికను సభలో డాక్టర్ వీరన్న సోదాహరణంగా వివరించారు.సీనియర్ క్లబ్ బాద్యులు డాక్టర్ లక్ష్మీనరసింహ రావు, డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి,రీజినల్ చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి, శారద, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ లయన్స్ క్లబ్ కు ప్రత్యేక స్థానం ఉందని,ఇక ముందు కూడా ఆ స్తానాన్ని కాపాడేందుకు నూతన కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక హీత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా భీమ్స్ పుట్టినరోజు కూడా కావడంతో ఆయనచేత కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. ఇంకా కార్యక్రమంలో కొండపల్లి కేశవరావు, పరకాల శ్రీనివాస్ రెడ్డి, అనుమానాల వెంకటేశ్వర్లు,డాక్టర్ అర్జున్ రెడ్డి, దేవి రెడ్డి, అనిల్ గుప్త, వి.జగన్మోహన్ రావు, డాక్టర్ నెహ్రూ రాథోడ్, రాజ్ కుమార్, అల్టెక్ రమేష్, అశోక్, శ్రీనివాస్ నాయక్, బొడ్ల మధు సూదన్ రావు,నవాబ్, పమ్మి సనాతనా చారి, సాదుల సురేశ్, పరకాల ఇంద్రనీల్ రెడ్డి, చౌడవరపు సుధాకర్, రాళీనాధ్, పుప్పాల రమేష్ బాబు, లయన్ లేడీస్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

### ప్రధానోపాధ్యాయులు సోమయ్య



నెల్లికుదురు మే 26 మేజర్ న్యూస్(సూర్య) బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగాపిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య అన్నారు.ఆదివారం మండలంలోని రామన్నగూడెం అంగన్వాడి సెంటర్లో పేరెంట్ టీచర్ మీటింగ్ను నిర్వహించారు.హెచ్ఎం మాట్లాడుతూ మే 23వ తేదీన నిర్వహించే మీటింగ్ ప్రభుత్వం 26వ తేదీకి మార్చిందనిఅన్నారు.అంగన్వాడి టీచర్లు గ్రామ పెద్దల సహకారంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకుపంపేదిశగా కృషి చేయాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయనిఅన్నారు.ఈ కార్యక్రమంలో వివో ఏ,పంచాయతీ కార్యదర్శి అశోక్,వివో మంజుల, సుజాత,అంగన్వాడి ఆయా సారమ్మ,ప్రధాన ఉపాధ్యాయులు రేష్మ బేగం,ఉపాధ్యాయులు అరుణ,బుచ్చయ్య,వెంకటేశ్వర్లు,యాదగిరి,రమేష్,సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాల పంపిణీ



పెద్దవంగర, మే 27, (సూర్య న్యూస్)ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న జనము, జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ ఓ స్వామి నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు జనము జీలుగు విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 259 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు మరియు 40 క్వింటాళ్ల జనుము విత్తనాలు మండలంలోని కో-పరేటివ్ రైతు బజార్ మరియు రైతు ఆగ్రోస్ లలో రైతులకు అందుబాటులో ఉన్నాయని, భూసారాన్ని పెంచి పంట దిగుబడినిచ్చే ఈ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ స్వామి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఏఈఓ యశస్విని, రైతులు రాములు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి, మే 26(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాల పోస్టర్ ను మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫోరం మండల అధ్యక్షులు కోల రమేష్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 31న హైదరాబాదులో నిర్వహించే తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ వేడుకలకు మండలంలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇందులో జర్నలిస్టులు అలుగు రమేష్, అప్పని సిద్దు, మేకల శ్యామ్, శిఖ బిక్షపతి, ఉడుత శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

# పాలకుర్తి లో బడి బాట కార్యక్రమం

పాలకుర్తి మే 26 మేజర్ న్యూస్ (సూర్య)ముందస్తు బడిబాట కార్యాచరణలో భాగంగా సోమవారం జెడ్.పి.ఎస్.ఎస్ పాలకుర్తి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పి. శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో టెంపుల్ కాలనీ ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్,పిఎస్ పాలకుర్తి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు భాగస్వాములు కావడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలు జీరో టు 14 సంవత్సరంల పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాల నుండి హైస్కూల్ వరకు అందరినీ బడిలో చేర్పించాలని నిర్ణయం చేయడం జరిగింది. ఇందులో అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంద రి సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని తీర్మానించడం అయినది. విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని పిల్లలందరూ నమోదయ్యే వరకు, బడిబాట కార్యక్రమం ముగింపు వరకు కొనసాగించాలని నిర్ణయించినది. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పి.సంపత్,అష్రఫ్ సుల్తానా, బి వెంకటయ్య, సిహెచ్ రమేష్, మొహీరున్నీసా బేగం, టీ మధు, రామకృష్ణ, అశోక్, సమత, ఎం శ్రీనివాస్ పి. విజయ్ కుమార్, ఎస్ విజయేందర్ మంజుల మరియు అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి, యాక లక్ష్మి, గీతారాణి,సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్

పాలకుర్తిమే 26 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో మే 8 నుంచి 26 వరకు జరిగిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా బమ్మెర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకున్న విద్యార్థుల గురించి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి మాట్లాడుతూ వేసవి శిక్షణను తెలంగాణ ప్రభుత్వం వేసవిలో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా నూతన నైపుణ్యాలు నేర్చుకోవడానికి తొలిసారిగా ఒక మంచి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందించారని అన్నారు. అలాగే విద్యార్థులకు కూడా సమయం వృధా చేసుకోకుండా ప్రతిరోజు క్రమం తప్పకుండా వచ్చి వారు కంప్యూటర్ నైపుణ్యం తో పాటు ఇండోర్ అవుట్డోర్ గేమ్స్ కూడా నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ వేసవి శిబిరం శిక్షకులుగా జంపాల సౌమ్య గారు కంప్యూటర్ శిక్షణతో పాటు యోగ, చెస్, క్యారం బోర్డ్ మరియు షటిల్ విద్యార్థులకు శిక్షణ అందించారు. అలాగే రాసాల నందిని గారు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు విద్యార్థులకు నేర్పించారని అన్నారు.ఈ సమావేశంలో విద్యార్థులు నేర్చుకున్న అన్ని కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించడం జరిగిందని అన్నారు.ఈ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు,వెంకటేశ్వర్లు,నరసింహస్వామి, యాకుబ్ భాష, స్వామి, ఇన్ స్ట్రక్టర్లు జంపాల సౌమ్య, రాసారా నందిని మరియు గ్రామ యోజన నాయకులు జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి





### ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు

### పదేండ్ల సమస్య కుపది నిమిషాల్లో పరిష్కారం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, మే 26, మేజర్ న్యూస్ సూర్య,యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారంవరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేటలోని 47వ డివిజన్ కడిపికొండ ఫ్లయ్ఓవర్ బ్రిడ్జ్ సమీపంలోని ఎలక్ట్రికల్ లోకో షెడ్ వద్ద గల రైల్వే ట్రాక్ కిందినుండి ఉన్న కల్వర్టును శుభ్రపరిచే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంబించారు.కల్వర్టులో కూరుకుపొయిన చెత్త వల్ల వర్షాకాలం లో నీరు నిలిచి బుడిదిగడ్డ, బాబుజినగర్, డిజిల్ కాలని,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు మునిగిపోయి అయా ప్రాంతాల్లో నివసించే వారి ఇండ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యేవారని తెలిపారు. కొద్ది వానకే కాజీపేట రైల్వే స్టేషన్ మూనిగి పొయేది. దాని ద్వారా నీరు బయటికి వచ్చి రోడ్లన్నీ జలమయమై చిరు వ్యాపారస్తులు , వాహనదారులు ఇబ్బందుల పాలైయ్యేవారు. రానున్న వానకాలం దృష్ట్యా మళ్లీ ఇలాంటి సమస్య తలెత్తకూడదని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రైల్వే అదికారులతో కలిసి ఈఎల్ఎస్ వద్ద గల కల్వర్టుని పరిశీలించి తక్షణమే తగు చర్యలు చేపట్టాలని సంబదిత అధికారులను ఆదేశించారు. కల్వర్టు శుద్దికరణ , నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపతికన జరగాలని, రానున్న వర్షాలకు చుక్క నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. ఎలాంటి అవసరం ఉన్న తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అదికారులకు సూచించారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు.పదేండ్ల సమస్యను తన దృష్టికి తీసుకు రాగానే పది నిమిషాల్లో పరిష్కారం చూపినందుకు స్థానిక ప్రజలు అనందంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తనాల పంపిణీ



పెద్దవంగర, మే 27, (సూర్య న్యూస్)ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న జనము, జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏ ఓ స్వామి నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు జనము జీలుగు విత్తనాలను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 259 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు మరియు 40 క్వింటాళ్ల జనుము విత్తనాలు మండలంలోని కో-పరేటివ్ రైతు బజార్ మరియు రైతు ఆగ్రోస్ లలో రైతులకు అందుబాటులో ఉన్నాయని, భూసారాన్ని పెంచి పంట దిగుబడినిచ్చే ఈ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏఓ స్వామి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్ధసాని సురేష్, ఏఈఓ యశస్విని, రైతులు రాములు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన నడికుడ మాజీ సర్పంచ్



నడి కూడ మే 26 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ ల బదిలీల్లో భాగంగా ఇటీవల నడి కూడ మండల తహసిల్దార్ బదిలీపై వెళ్లగా నూతన తహసీల్దారుగా గుజ్జుల రవీందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా నడికుడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు సోమవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు



శాయంపేట, మే 26, మేజర్ న్యూస్ సూర్య తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సామల మధుసూదన్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మధుసూదన్ కేక్ కట్ చేసి సీట్లను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. రాజ్ కుమార్ పద్మశాలి కులబాంధవులకు సహాయ సహకారాలు అందించాలని, పద్మశాలి కుల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తలసరి ఆదాయం రెట్టింపైతే ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు ఎందుకు ఆపలేదు





## యుద్దోన్మాదులు, మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి

## ఘనంగా ప్రారంభమైన సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు

హసన్‌పర్తి, మే 26, మేజర్ న్యూస్ (సూర్య).గడిచిన పదేళ్ళలో దేశంలో తలసరి ఆదాయం రెట్టింపు అయితే ఆకలి చావులను, రైతుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేక పోయారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం సిపిఐ హనుమకొండ జిల్లా ద్వితీయ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. బహిరంగ సభ ముందు డాక్టర్ సోమేశ్వర్ హాస్పిటల్ నుండి హై స్కూల్ వరకు సిపిఐ భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అద్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరై చాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత తలసరి ఆదాయం రెట్టింపు అయితే ప్రజల కొనుగోలు శక్తి ఎందుకు పెరగలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎందుకు రాలేదని, రైతుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఎందుకు కల్పించబడలేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని చెప్పారు. మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్దోన్మాదానికి తెరలేపిందని, మతోన్మాదులు, యుద్దోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నదని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కేంద్రం విఫలం అయిందన్నారు. రెండు సంవత్సరాల క్రితం కాజీపేటలో ప్రధాని మోడీ శంఖుస్థాపన చేసిన కోచ్ ఫ్యాక్టరీకి నేటివరకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమయిందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎన్నో ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు గుడిసె వాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, నిలువనీడలేని పేదలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నడిపింది సిపిఐ అని, జిల్లా సమగ్ర అభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.

**ఎర్రజెండాలతో ఎరుపెక్కిన హసన్ పర్తి**

రెండు రోజుల పాటు జరుగనున్న సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర జెండాలు, బ్యానర్లతో, పురుషులు ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు దరించి ప్రదర్శనలో పాల్గొనడంతో హసన్ పర్తి ఎరుపెక్కింది. స్థానిక సోమశేఖర హాస్పిటల్ నుండి హైస్కూల్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం హైస్కూల్ లో జరిగిన బహిరంగ సభలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేదునూరి రాజమౌళి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకిర్త ఓదెలు, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ఆద్వర్యంలో కళాకారులు పాటలు పాడి ఉత్తేజ పరిచారు.

# పారదర్శకంగా పాత వస్తువుల వేలం....






మహబూబాబాద్ మే 26 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్ఐ స్టోర్స్,ఎం.టి సెక్షన్ వద్ద ఉన్న పనికిరాని వాహన భాగాలు, ఫర్నిచర్, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువుల బహిరంగ వేలం సోమ వారం విజయవంతంగా నిర్వహించారు.ఈ వేలంలో ఎం.టి సెక్షన్ నుంచి వచ్చే పనికి రాని వాహన భాగాల ద్వారా మొత్తం రూ. 46,200,ఆర్ఐ స్టోర్స్ లోని ఇతర వస్తువుల ద్వారా మొత్తం రూ. 1,25,900/- ఆదాయం లభించింది.

ఈ బహిరంగ వేలం పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,డి.సి.ఆర్.బి సీఐ సత్యనారాయణ, ఎస్. బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, ఏ డి సువరింటెండెంట్, ఆర్.ఐ బి.సోములు నాయక్ ఆర్.ఐ భాస్కర్ ల సమక్షంలో వేలం నిర్వహించారు.ఈ మొత్తం సొమ్మును జిల్లా ట్రెజరీ లో డీడీ ద్వారా జమా చేయడం జరిగింది.

## టీ జీపీ సెక్రటరీస్ జే ఏ సి మండల అధ్యక్షునిగా రామునాయక్.




కురవి మే 26,మేజర్ న్యూస్ (సూర్య):ఉమ్మడి కురవి మండల జీపీ సెక్రటరీస్ జే ఏ సి మండల అధ్యక్షునిగా గుగులోత్ రామునాయుక్ ని ఎన్నుకున్నారు.సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో కురవి, సీరోల్ ఉమ్మడి జి పి సెక్రటరీల మూడు సంఘాలు కలిసి తెలంగాణ జి పి సెక్రటరీ- జేఏసీ కురవి గా కురవి,సిరోల్ మండల కార్యదర్శులు ఏర్పాటు చేసుకున్నారు. జేఏసీ గౌరవ అధ్యక్షులుగా కుచన సతీష్, జనరల్ సెక్రటరీ గా జటంగి రమేష్, కన్వీనర్స్ గా వాంకుడోత్ శ్రీహరి, డి వెంకటేశ్వర్లు,సభ్యులుగా ఊరుకొండ రాజు, ఎం డి కరిష్మా, రజిత, వెంకటేష్, తుపాకుల అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు రాము నాయక్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని సంఘాలు కలిసి ఒక జేఏసీ గా ఏర్పాటు కావడం శుభపరిణామం అని ఆయన అన్నారు. కార్యదర్శులు గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా జేఏసీ పనిచేస్తుందని తెలిపారు.

## నివాళులు.



కురవి మే 26,మేజర్ న్యూస్ (సూర్య):శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి గుండె పోటుతో హటార్మరణం చెందిన పోలోజు రవికుమార్ చిత్రపటానికి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, సభ్యులు బాలగని శ్రీనివాస్ జనార్దన్ రెడ్డి వెంపటి శ్రీను సత్యనారాయణ వెంకటేష్ గౌడ్ సోమ్లా కార్యనిర్వాహనఅదికారి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది సోమవారం దేవాలయ సత్రాల సముదాయంలో నివాళులర్పించారు.

## ముల్కనూర్ లో ముందస్తు బడిబాట




భీమదేవరపల్లి, మే 26(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో సోమవారం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా "ప్రైవేటు బడి వద్దు- ప్రభుత్వ బడి ముద్దు" అనే నినాదంతో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి విద్యార్థుల వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను గూర్చి తల్లిదండ్రులకు వివరించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## చర్చిలో విద్యుత్ ఘాతం పేలిన ఫ్రిడ్జ్, తప్పిన ప్రమాదం



చిట్యాల, మే 26 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న చర్చిలో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఫ్రిడ్జి పేలిపోయి, ఇంట్లో వస్తువులపై పొగ పేరుకుపోయిందని గ్రామ స్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం చర్చి పాస్టర్ రమేష్ రజిత దంపతులు, తన కూతురు రేష్మను హాస్పటల్ కు తీసుకెళ్లారు. కుమారుడు రోహిత్ ఆడుకోవడానికి బయట వెళ్లినట్లు తెలిపారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సమయంలోనే భారీ శబ్దం రావడంతో స్థానికులు వచ్చి చూడగా ఇంట్లోంచి పొగలు రావడంతో చుట్టు పక్కల వాళ్ళు పాస్టర్ కు సమాచారాన్ని అందించారు. పాస్టర్ వచ్చి తలుపులు తీయగా ఫ్రిడ్జ్ పేలిపోయి ఇళ్లు మొత్తం పొగతో నిండి పోయిందన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత విద్యుత్ శాఖ అధికారులే కారణమని, నష్టపరిహారం చెల్లించాలని పాస్టర్ కోరారు. ఏఈ చంద్రశేఖర్ ను వివరణ కోరగా%ఎ%33 కెవి లైన్ కింద చర్చికి వచ్చే ఎల్ టి లైన్ ఉందని, లైను మంటలు లేవడానికి గాలి దుమారం లేదని పక్షుల, భారీ వాహనాలు వెళ్లలేదని, ప్రజల వలన జరిగితే జరగాలని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. లిఅనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ బందెల ప్రేమ్ కుమార్, మొగిలి లు ఘటన స్థలానికి వెళ్లి పరామర్శించి బాధితునికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.